# డబ్బుకోసం

శ్రీమతి జంధ్యాల సరోజ.

సీతారామయ్యంటే అవూళ్ళో చాలా మందికి తెలుసు. నాలుగేళ్ళ క్రితం, దమ్మిడిలేకుండా వచ్చిన సీతారామయ్య ఆస్తి, ఇల్లు సంపాదించుకుని నలుగురిలోనూ పేరు సంపాదించాడు. ఇది అందరికీ ఆశ్చర్యాన్ని కలిగించింది. కాని అంతటితో ఆగలేదు. కొడుకులిద్దరికీ పెళ్ళిళ్ళు చేసేనాటికి సీతారామయ్య లక్షాధికారి! పెద్దవాళ్ళయిన కొడుకులిద్దరిపై భారంమోపి, విశ్రాంతి తీసుకోవాలను కుంటున్న సీతారామయ్యకు, హఠాత్తుగా రోగం వచ్చింది. అనుకోకుండా కొడుకులిద్దరికీ అధికారమూ ఆస్తీ చేతిలోకి వచ్చినాయి.

సీతారామయ్య, కొడుకులూ, కోడళ్ళూ - మనుమలూ, సరిగా చూడటం లేదని గ్రహించాడు. ఆస్తీ అధికారమూ చేతిలోనికి వచ్చేసరికి—అంతవరకూ అణగి వుండిన కొడుకులూ, కోడళ్ళూ — తనను పురుగుకంటే హీనంగా చూస్తుండడం చూచి సీతారామయ్య ఆశ్చర్య పోయాడు.

"వాళ్ళు రాకుంటే మానె, పసిపిల్లల్ని రానీయరేం?" అనుకున్నాడు సీతారామయ్య. "ఎప్పుడూ తాత దగ్గరకెళ్ళకండి, దగ్గుతూ వుంటాడు, జాగ్రత్త!" అని కోడలు పిల్లలకు చెబుతూ వుండడం విన్నాడు చాలాసార్లు.

సీతారామయ్య పడక పశువుల కొట్టంలోనికి మార్చారు

సీతారామయ్య చిన్ననాటి స్నేహితుడు, పరంధామయ్య అప్పుడప్పుడు వచ్చి ధైర్యం చెప్పిపోతూండేవాడు సీతారామయ్య— "ఒరే! నలుగురిలో మంచివాడని పించుకున్న నాకీగతి యెన్నాళ్ళు? ఏదైనా వుపాయం చెప్పు" అని యేడ్చేవాడు.

సీతారామయ్య నోరుతెరచి "మందు ఐపోయిందిరా!" అంటే "ఇప్పుడు డబ్బుయెక్కడ" అని విసుక్కున్నారు కొడుకులు.

ఒక రోజున పరంధామయ్య చాలా ఉత్సాహంగా — "చూడు సీతారామయ్యా! నేనో ఉపాయం చెబుతా అల్లా చేస్తావా?" అని అడిగాడు. "నీకంటే నా కెవరున్నారు ఎందుకు చెయ్యనూ. చెప్పు" అన్నాడు సీతారామయ్య. పరంధామయ్య, సీతారామయ్య చెవిలో యేదో చెప్పాడు. సీతారామయ్య తలవూపాడు. పరంధామయ్య వెళ్ళి పోయాడు.

ఎవరైనా డబ్బియ్యవలసిన వాళ్ళేమోనని పెద్దకొడుకు "ఇంతసేపూ నీతో మాట్లాడుతున్నది ఎవరూ?" అని అడిగాడు.

"అతనా? చిన్నప్పటి స్నేహితుడు పరంధామయ్య నాకియ్య వలసిన పదివేలూ కొన్నాళ్ళకుగాని యియ్యలేనంటున్నాడు" అనగానే "పదివేలే! నాకు తెలియనే తెలియదే!" అని ఆశ్చర్యంగా అడిగాడు. అవును మీకు తెలియదు. అతను నమ్మకమైనవాడని, నోటురాయకుండానే పదివేలుయిచ్చాను. అతన్ని మంచిగాఅడిగితే తప్పకుండా యిస్తాడు. అప్పుడప్పుడూ అడుగు తూండండి" అన్నాడు సీతారామయ్య.

తాత దశతిరిగింది. కొడుకులేకాదు - కోడళ్ళూ మనమలూ కూడా అన్న దానికి అవునంటూ అడుగులకు మడుగులొత్తు తున్నారు.

కాని, సీతారామయ్య హఠాత్తుగా కళ్ళుమూశాడు.

కొడుకులు మహావైభవంగా దహన సంస్కారాలు జరిపారు. పరంధామయ్య పోయేముందు సీలుచేసిన పెట్టె కొడుకులకిచ్చి "మీకియ్య వలసినదంతా దానిలో వుందండి!" అని చెప్పి వెళ్ళిపోయాడు.

కొడుకులిద్దరూ తొందరగా పెట్టెతెరచి చూచారు. పెట్టెలో గులకరాళ్ళు!! కొడుకులిద్దరూ మండిపడ్డారు - పెట్టెలోవున్న కాగితం విప్పి చదువుకున్నారు.

"అబ్బాయిలూ! మీరేనాడూ మీ నాన్నని స
పెట్టలేదు. అదీ గాక బాధపడుతున్న వాడిని చా
చూచారు మీకు డబ్బే ప్రధానం! అందుకనే ప
చించి—పదివేలు బాకీ వున్నట్టు చెప్పాను, నావు
ఫలించింది. మీనాన్నను ఆదరించారు. ఈ మాటలు మీరు నమ్మకపోవచ్చు! కాని నన్నేమీ చేయలేరు. మీరు ఎంత తిట్టుకున్నా ఫరవాలేదు. అని.

కొడుకులు తిట్టుకున్నారు పరంధామయ్యని. చేసేదేమీ లేక —"నిజమే చాలా తప్పుచేశాం! మనకు బాగా బుద్ధి వచ్చేటట్టు చేశాడు" అనుకున్నారు.